


జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

## సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

❖ మనిషి లీల పేరు - **కల.**

దేవుని కల పేరు - **లీల.**

❖ కలకు **నిద్ర** ఆధారం; ప్రపంచానికి **మాయ** ఆధారం.

మొదటిది **చిన మాయ**, రెండవది **పెను మాయ.**

❖ కలలోని నేను - నామ రూప **సహితుడను.**

కల కనే నేను - నామ రూప **రహితుడను.**

❖ నిద్రలో (అజ్ఞానం) ఉన్న తాను - సృష్టిలో **ఒక అంశ.**

మెలకువలో (జ్ఞానం) ఉన్న తాను - **సృష్టికర్త.**

❖ నిద్ర అనేది **బ్లాక్ హోల్** లాంటిది.

తనతో సహా సర్వ ప్రపంచం అందులోకి వెళ్లి **లయమైపోతుంది.**

❖ '**ఇది నిజం**' అని అనుకుంటేనే అన్ని **బాధిస్తాయి.**

'**ఇది కల**'(మాయ) అని ఉంటే ఏది **బాధించదు.**

❖ నిద్రలో సృష్టి **బీజరూపంలో** ఉంటుంది.

అదే కలగా, మెలకువగా **విస్తరిస్తుంది.**